


# నరమేధం...... అరుణ

ఆఫీసులో కూర్చుని పనిచూసుకుంటున్నానన్న మాటేకాని నా చెవుల్లో ఇంకా ఆ నీరాంగాలే గింగురుమంటున్నై. ఆ తప్పెట మోతలకి నా గుండెలు ఇంకా అలిసిపోతున్నై. ఓహ్ ఏం బాకాలు, ఏం కాహళాల శబ్దం! బాకాలూదే వాళ్ల బుగ్గలు చిరుగుతయ్యేమో అనిపించేది. శంఖారావాలతో చెవులు పనిచెయ్యటం లేదు. కంచు తప్పెట తాళాలు కొట్టేవాళ్ల చేతుల్లో వున్నది రక్తమాంసాలా ? ఇనుమా ? ఏమో ! మార్దంగికులు వాయించినవి తోలుతో చేసిన మద్దెళ్లేనా ? ఏమిడవ్వలు. ఎన్ని ఎందలుండి వుంటై ? అవజగాళ్ళు ఏ అడవుల్లోంచి వొచ్చి వుంటారో ? ఈ కరడలు వాయించటం వీళ్లకి ఎవరు నేర్పివుంటారు ? భూతప్రేత పిశాచాలా లేక బ్రహ్మరాక్షసులా ? మానసికంగా అయినా, ఈ భయానక అద్భుతరసం భరించలేక పోతున్నాను. అదే మబ్బు కమ్ముతున్నది. ముంచేస్తున్నది. చుట్టేస్తున్నది. ఏమిటో అంతా అయోమయంగా వుంది. ఈ వాద్యగాళ్లంతా బక్కచిక్కి పూటకూడా కడుపునిండని భుక్తితో జీవయాత్ర సాగిస్తున్నవాళ్లే. మరి ఆ శక్తి ఎక్కడిదో ? ఏమిటో ! వాళ్లు తాగిన మాట నిజమే. కాని ఓ నాలుగుముంతల గుడుంబాకు ఎంత శక్తి ! ఆశ్చర్యం. దాన్నే కార్లో పెట్రోలు బదులుపోస్తే ఇంతశక్తి వొస్తుందేమో !

అబ్బ ఆ దృశ్యాలు తల్చుకుంటే వొళ్లు జలదరిస్తున్నది. అసలదంతా కలా నిజమా ? తెలియటంలేదు. రాణా వారమైనా ఇంకా రాలేదు అడుగుదామంటె. నా కళ్ల ఎదుట ఆ గడిచిన రోజులు, జరిగిన సంఘటనలు కదులుతున్నై. స్మృతి పథంలో మళ్ళీ సుళ్ళు తిరుగుతున్నై. ఆ రోజున...

"సాబ్. మిమ్మల్ని బాస్ రమ్మంటున్నారు"

"లోపల ఎవరున్నారు ?"

"రాణాసాబ్, బాస్ అంతే."

"పద వస్తున్నా".

"మే ఐ కమిన్ సార్ ?"

"కమిన్ ప్లీజ్".

"గుడ్ మార్నింగ్ సార్".

"వెరీ గుడ్ మార్నింగ్ యంగ్‌మాన్. కూర్చో సారథీ నీకు, రాణాకి ఒక స్పెషల్ పని తగిలింది."

రాణాని గురించి ఇక్కడ కొంచెం చెప్పాలి. రాణా నేను చిన్ననాటి స్నేహితులం. ఒకే వూరు. ఒకే స్కూలు. ఇరుగుపొరుగు. రాణా నాకంటే రెండేళ్ళు పెద్ద. ధైర్యస్తుడు. సాహసి. దుడుకు పిండం. దీంతో నాకో పెద్ద హీరో ఐనాడు. నేను లక్ష్మణస్వామినై అతన్ని అనుసరించే వాణ్ణి. వాడు పోలీస్ శాఖలో చేరడం నాకూ అందులోనే చేరాలనే ఆసక్తి కలిగించింది. చివరికంతే చేశాను కూడా. ఇద్దరం ఒకటిగా పనిచేసేవాళ్ళం. ఒకరికొకళ్ళం అండదండగా నిలిచాం. మా టీమ్ వర్క్‌కి మంచిపేరొచ్చింది. ఇద్దరికి పని పడ్డదంటే మా ఇద్దరినే ఆ పనికి పంపేవాళ్ళు. వాడి దుడుకుతనానికి నా సౌమ్యత వేడినీళ్లకి చన్నీళ్లుగా పనిచేసేది. నాకు మాట్లాడటం రాదు. రాణాయే మా టీమ్ వక్త.

"చెప్పండి సార్".

"మీ రిద్దరూ చిన్నవాళ్లు. ఇట్లాంటి పనిలో అనుభవం లేనివాళ్లు. ఏం చేస్తారో అని అనుమానంగా వుంది."

"మరేం ఫరవాలేదు సార్. చెప్పండి. మేమిద్దరం అగ్ని—వాన అని తెలుసుకదా సార్."


"తెలుసయ్యా. కాని దీంట్లో వేరే శక్తులు కొన్ని కలిసి విజృంభిస్తయ్ రాణా. మీవల్ల అవుతుందో లేదో."

"మా వెంట సిబ్బందిని పంపండి. వీళ్ళ మనకలవాటు పడ్డవాళ్లే కదా. పని చురుగ్గా చేస్తాం" రాణా మళ్లీ అన్నాడు.

"అదే వీలు కాదు. మీ ఇద్దరితో ఇంకో వెరి ఇద్దరిని పంపగలనే కాని అంతకన్న పంపలేను. రూల్సు లేవు. స్థానిక సిబ్బందినే వుపయోగించుకోవాలి."

"వాళ్ళకి సహకరించమని ఉత్తరువులు పంపండి" అన్నాను నేను.





''ఆర్డరివ్వగానే సరిపోదు సారథీ. ఇది వాళ్ల స్థానిక సమస్య. వాళ్ల నమ్మకాలు, స్థానిక రాజకీయాలు, వాళ్ల లీడర్ల ఏవర్లు ఇందులో ఎక్కువ.''

''పోనివ్వండి సార్ పనేమిటో చెప్పండి'' రాణా అందుకున్నాడు.

''అదే చెప్తా విను రాణా. తొందరపడకు'' అంటుండగానే మా డిప్యూటీ బాస్ లోపలికొచ్చాడు విష్ చేస్తూ.

''రా మహేంద్రా కూర్చో...''

''మీరేదో తీవ్రంగా ఆలోచిస్తున్నారు. మళ్లొస్తా సార్.''

''ఫరవాలేదయ్యా కూర్చో, ఏమీ లేదు. ఈ ఏటి ములుగుజాతరకి వీళ్లని పంపాలను కుంటున్నా.''

''అట్లనా, మంచిదే కాని పోరళ్లు.''

''అదే నా ఆలోచన.''

''నన్ను పంపరాదా సార్. ఎప్పుడు నేనేగా పోత ?''

''ఔను సార్ మహేంద్రని పంపండి. పాపం మనసు పడుతున్నాడు.''

''నువ్వూరుకో రాణా. నీకింకా పెద్దపనివ్వా లనుకున్నా మహేంద్రా,''

''సార్ దయ. వస్తా'' అని బైటికి వెళ్లాడు, రాణాని కోరచూపు చూస్తూ.

''ఏమిటిసార్ అంత జోకొడుతున్నారు మహేంద్రని ?'' అన్నాడు రాణా.

''రాణా, నీకు తొందరెక్కువయ్యా. నీకు మహేంద్రకసలు పడదు. ఇంకా ఎందుకు రెచ్చ కొడతావ్ ? నా తరవాత వాడు. రేపు నీవతని కిందే పని చెయ్యాలి మర్చిపోకు.''

''ఆ క్రూక్ కింద పనా ? మొన్న నాకు ప్రమోషనొచ్చి పిస్టల్ తీసుకున్నందుకు ఎంత ఏడ్చాడు ? నేచావనైనా చస్తాగాని వాడి కింద పని చెయ్యను సార్.''

''అదే జరుగుతుందేమో చూడు'' అంటూ పని వివరాలు చెప్పాడు. అత్యవసర పరిస్థితుల్లో తను ఆదుకుంటానన్నాడు.

ఆ సాయంత్రమే బయల్దేరాం, రాణా నేను చెరి ఇద్దరు కానిస్టేబుల్స్‌తో. మేం పోవలిసిన వూరు కాజీపేటకి డెభై మైళ్లు. జాతరకి ఇంకా మూడు రోజుల వ్యవధి వుంది. ఆ రాత్రికే కాజీపేట హెడ్డాఫీసుకి చేరుకున్నాం. మా కాయితాలు చూపించాం. కాయితాలు చూసిన బాస్ ప్రభాకరం ముఖం ఎందుకో నల్లపడ్డది.

''మహేంద్రసాబ్ రాలేదా ఈసారి మీరొచ్చారు ? ఆయన కాంప్‌లో వున్నాడా ?''

''లేదండి. వేరేపనిమీద వుండిపోయినాడు మమ్మల్ని పంపారు'' అన్నాడు రాణా.

''చిన్నపిల్లలు మీకేం చాతనవుతుందీ బలగాన్నాపటం ?''

ఆయన యాభై ఏళ్ళు పైబడ్డ అనుభవజ్ఞుడు. మాకు ముప్పై కూడా నిండలేదు. ఐనా అంత చేతకాని వాళ్లమా మేము? ఏంచూసి అన్నాడనుకోవాలి ?''

''అన్నీ ఆలోచించే పంపారండి'' నేనన్నాను.

''నిజమే. కాని ముప్పై వేలమంది పైగా గుంపు చేరతారు. ఎన్నిరకాల ముఠాలో

తాజావార్తలకు, ప్రత్యేక శీర్షికలకు, వైవిధ్యంగల వ్యాసాలకు
ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి.

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి
తెల్లమచ్చలకు చికిత్స


తెల్లమచ్చలు నయంకాని వేమీ కాదు సకాలంలో సరైన చికిత్స చేస్తే మిగిలిన జబ్బులలాగే ఇది కూడ నయంచేయొచ్చు. మా నిరంతర పరిశోధనల ఫలితంగా తెల్లమచ్చ (బొల్లి)ను నయం చేయటంలో మేము విజయం సాధించాం. ఈ మందు ఎంత శక్తివంతమైందంటే ఎంత వేగంగా తగ్గిస్తుందంటే—ఉపయోగించిన వెంటనే చర్మం రంగు మారటం ప్రారంభిస్తుంది, కుదుళ్ళను నాశనం చేస్తుంది. మరియు చర్మం యొక్క సహజరంగును త్వరగా పునరుద్ధరిస్తుంది. ఇతర వైద్యులతో మీరు విసిగిపోయి వుంటే మా మందును ఒక్కసారి వాడినంతనే మీకు తృప్తి కలుగుతుంది. మీ జబ్బును గురించిన పూర్తి వివరాలు వ్రాసి మా ఉచిత సలహాను అడగండి.
**SRI AYURVEDIC PHARMACY** (A S.P.)
**P.O. KATRI SARAI (GAYA)**





ఎ.జిస్
రింగ్ సోలిన్
తామర, చిడుము మరియు ఎగ్జిమా
మున్నగు చర్మవ్యాధులకు శ్రేష్ఠమైనది
**SAGSONS CHEMICAL CO.,**
MADRAS-81

## నరమేధం

వుంటారు. మీరిద్దరు వాళ్లిద్దరిద్దరితో దీన్ని అదుపుచేయగలరా?''

''మనుషులను తెచ్చుకోవటానికి వీల్లేక పోయింది. అందుకే స్థానిక సిబ్బందిని అడగటం'' రాణా గట్టిగానే అన్నాడు వాదనకి దిగుతూ.

''మీకు అర్థంకావడల్లేదు. స్థానిక సిబ్బంది ఇటువంటివాటిల్లో జోక్యం చేసుకోదు. చేసుకున్నా అంటీముట్టనట్టే. పేరుకుమాత్రమే.''

''ప్రతి సంవత్సరం ఇంతేనా? మరి ఇన్నేళ్లు ఎట్లా గడిచిందీ?''

''అందుకే మీరు చిన్నవాళ్లంటున్నాం ఇక్కడి పరిస్థితి ఇంతే. కాని మీవాళ్లు ఏంచేసే వాళ్లంటే...''

''చెప్పండి. వెనకాడుతున్నారేం?'' అన్నాడు రాణా.

''అదే మీ మహేంద్రలాంటి వాళ్లొస్తే, అక్కడి మోతుబర్లదగ్గర, వ్యాపారస్తుల దగ్గర పోగుచేసి కులపెద్దలకి, వూరిలో ముఠాదార్లకి, స్థానిక సిబ్బందికి ముట్టచెప్పి ఏ అలజడికాకుండా సర్దుబాటు చేస్తారు.''

''అప్పుడు స్థానిక సిబ్బంది రంగంలోకి దూకుతుందా?''

''లక్షణంగా, తలా కొంచెం తడిచేస్తే సరి.''

''ఆహాఁ. అట్లాగా. అయితే మహేంద్ర గారికి, మీకు ఏటా ఎంత ముడుతుందో?''

''ఎంత లేదన్నా చెరి పాతిక, ముప్పై మిగుల్తుంది.''

''ఆయనొస్తే బాగుండేది ఐతే.''

''అందుకేగా రాగానే అడిగింది. మీకనుభవం లేదు. ఇంత సమర్థించుకు రాగలరో లేదో అని.''

''మీరు పెద్దలున్నారుగా మాకు సాయం చెయ్యటానికి.''

''ఉన్నాకాని తెరవెనకనే వుంటా. ముందు కాదు. నేను స్థానిక సిబ్బంది నిచ్చినా వాళ్లకి మామూళ్లు ముట్టందే లాభంలేదు.''

''ఇది మరీ అన్యాయం. మనం జీతాలు తీసుకోవటంలేదూ?''

''జీతాలు వేరే, ఇది వేరే, దేనికదే.''

''మీరుకూడా అట్లా అంటే ఎట్లాగా?''

''నేననేదేమిటి? అందరూ ఒకటే! అందుకే మీరు చిన్నవాళ్లు, కొత్తవాళ్లు అనేది.''

''అంతేనంటారు. ఒక లకారమైనా కళ్లచూడందే ఈ జాతర సవ్యంగా ముగవదంటారు!''

''ఆహాఁ అంతేమరి.''

''సరే చూస్తాం మా శాయశక్తులా.''

''మీకు అలవికాదనుకుంటా?''

''అప్పుడు మీ దగ్గరికే వస్తా!''

''సమయం మించిపోయిన తరవాత నేను చెయ్యకలిగేది మాత్రమేముంటుంది?''

''మనిషిగా చెయ్యాలనుకునేది ఏమీ లేక పోయినా, ఆఫీసర్‌గా చెయ్యవలసింది కొంత వుంటుందిగా ''

''అది చాలా స్వల్పం పని గడవదు పరిస్థితి విషమించకముందే చూడండి లేకపోతే అపాయం తప్పదు ''

''మీరిక్కడ ఎన్నేళ్ళుగా వుంటున్నారు ?''

''దాదాపు ఎనిమిది సంవత్సరాలయింది ''

''మరి మీ పలుకుబడితో పని జరగదా ?''

''ఆ పలుకుబడి విలువే నేనిందాక చెప్పింది ''

''నిజమే మరి మాకే లేంది మీకెక్కణ్నించి తెస్తాం ?''

''దేనికైనా మొదలంటూ వుంటుందికదా ఇప్పుడు మొదలుపెట్టండి కడుపులో చల్ల కదలకుండా క్షేమంగా వచ్చి లాభాన వెళ్తారు ''

''అట్లా అయితే నేనసలు వెళ్లనే వెళ్లను అయినా మీరు బాగా ఆలోచించే చెప్తున్నారా ?''

''ఆఁ నే బాగానే ఆలోచించా మీరే ఆలోచించాలి ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు, మీరు తిరిగి వెళ్లి సుఫేం(దాని పంపించండి ''

''సరే నేనూ ఆలోచిస్తా గూడానికి పోవటానికి మాకు జీపుని, మనుషుల్ని ఇప్పించండి ''

''సరే ఇస్తాను కాని మూడొంతుల మంది అక్కడే వున్నారు మొత్తం నూటయాభై మంది వుంటారు సమయానికింకో వందమందిని పంపుతాను మల్లయ్యా'' అంటూ పిలిచాడు

''అయ్యా !'' అంటూ ఒకతను లోపల కొచ్చాడు

''యాదగిరిని పిలు ''

''లేదు దొరా ములుగెళ్లిండు ''

''వం(దయ్య ?''

''ఆయనంతె దొరా ''

''అయితే జంగయ్యన్ని పిలువు ''

''మంచిది దొరా ''

జంగయ్య సలాం అందుకుంటూనే (ప్రభాకరం ''చూడు జంగయ్య ! వీళ్లు పట్నం నించి వచ్చారు జతర పనిమీద వీళ్లని ములుగు తీసికెళ్లి అన్నీ చూపించి వివరంగా చెప్పు ''

మేం (ప్రభాకర్‌కి థాంక్స్ చెప్పి బైటికొచ్చాం రాణా ముఖం చూస్తేనే తెలుస్తున్నది వాడి ఆలోచనలెట్లా వున్నది ! — ఇద్దరిలో కోపం, విసుగు, అసహ్యం, అవమానం అన్నీ సుళ్లు తిరుగుతున్నై ఒకటే ఆలోచనలు బుర్రనిండా ఒకటే (ప్రశ్న ఏంచెయ్యాలి ? ఏంచెయ్యాలి ? ఏంచెయ్యాలి ?

జీపులో బయల్దేరాం రాణా, నేను, (డ్రైవరు, ముందు కూర్చున్నాం జంగయ్య, మా వాళ్లు వెనక వున్నారు ఎవరూ మాటల కుప(క్రమించటంలేదు ఎవరి ఆలోచనలు వాళ్లవి గుట్టలు, పొలాలు, చెరువులు, కాలవలు, రైలుగేట్లు, పశువుల మందలు వస్తున్నై పోతున్నై ఇన్నిజీవులున్నా జీపులో మాటల్లేవు అంతా నిశ్శబ్దం దీన్ని భంగపరుస్తూ ''ఫార్ ఉష్ ష్ ష్ అంటూ వినపడ్డది ఏమిటో అనుకునే లోపలే జీపు ఆగింది

ముందరి ఎడంటైర్ పగిలిపోయింది

''(డ్రైవర్ ఏమయింది ? '' అన్నాను

''టైర్ బర్స్ట్ అయింది సాబ్ ''

''స్పేర్ వీలుందా ? ''

'వుందిసాబ్ అరగంటలో వేసేస్తా ''

అందరం దిగాం మా వాళ్లని సాయం వుంచి, జంగయ్యని తీసుకుని పొలంగట్టు మీద కూర్చున్నాం

జంగయ్యే మొదలుపెట్టాడు ''దొరలూ మీరిద్దరూ చిన్నవాళ్లు ఈ జాతర కెందు కొచ్చారయ్యా'' అంటూ

''ఏం నీకూ(డా డబ్బు రాదని దిగులా ?''

'శివ శివ ఎంతమాటయ్యా, నాకు యాభై దాటినై అయ్యా ఈ (ప్రభాకరంతోనే నేనూ చేరాను— ఆయన పది చదివితే నే ఇంటర్ చదివా కాని చూస్తున్నారుగా ఆయన ఆ సింహాసనమెక్కాడు నేను ఈ (క్రిందనే మిగిలి పోయాను ''

''ఎందుకు జంగయ్యా !''

''ఎందుకంటే ఏంచెప్పను బాబూ మీ మాటలన్నీ ఇందాక గుమ్మంలోంచి విన్నాను మీ మాటలు నా ఆలోచనకి అద్దాలు బాబూ నేను, తినకుండా, ఇంకొకరిని తిననియ్యక, అబద్ధాలాడకుండా, దొంగ కేసులు మోపక, దౌర్జన్యంగా ప్రవర్తించలేక, న్యాయంగా పోయే నాకు ఇంతకన్నా ఏమిటౌతుంది ? అందరూ నన్ను పుల్లలో పురుగును తోసేసినట్టు పక్కకి నెడతారు నెట్టేశారు నెట్టేస్తున్నారు ''


''మరి ఇన్నాళ్లు ఇక్కడే ఎందుకున్నావ్ ?''

''ఏంచెయ్యను ? నేనేమి చెయ్యలేనివాడనని తెలుసుకోవటానికి కొంతకాలం పట్టింది నన్ను భరించలేనివాళ్లు నన్ను అసమర్థుడినని (ప్రచారం చేశారు అదే రికార్డుల్లోకి ఎక్కించారు బైట అవకాశాలు దొరకలేదు (ప్రభాకరంతో మీ మాటలు విన్నాక ఇంకా నీతి చావలేదనిపించింది మీరైనా మేల్కొండి బాబూ, బైటైన పడండి లేదా తలైనా ఎంచండి వృద్ధిలోకి రావాల్సిన వాళ్లు ''

జంగయ్య కంఠం వొణికింది కళ్లు తడితో మెరిసినై, మనసులోని ఆవేదన నిట్టూర్పై వెలువడింది ముఖం జేవురించింది ఒక ఆ(క్రందన అది కాని చేత కాని వాడిది

రాణా జంగయ్య భుజం మీద చెయ్యేసి ''చూడు జంగయ్యా న్యాయంగా పొయ్యేవాడికి కెప్పుడూ అడ్డంకులే, కష్టాలే, బాధలే, తప్పవు మనలాంటి వాళ్లు కొంతమంది అసమర్థులన బడే వాళ్లు పుట్టక మానరు బతికి తీరాల సము(ద్రంలో చినుకు పడి (ప్రయోజనం లేదని తెలిసి వాన కురవకుండా వుంటుందా? పొలం

ఇటీవల ఆం(ధ(ప్రదేశ్ సినీఆర్టిస్ట్స్ అసోసియేషన్ (హైదరాబాదు) వారు చలనచి(త్ర దర్శకుడు (శ్రీ బి భాస్కరరావుతో ఇష్టాగోష్ఠి జరిపిన సందర్భంగా స్వాగతం చెబుతున్న సంస్థ కార్యదర్శి (శ్రీ పి. శివకుమార్, నూతన కార్యవర్గ సభ్యులని చి(త్రంలో చూడవచ్చు



మీదే మేఘం వర్షిస్తుందా చెప్పు? అంతే మనం కూడా''మనది ఉడుతాభక్తి ఐతేకాని,సముద్రంలో నీటి బొట్టు. కాని తప్పదు. మనం మారలేం గదా. నువ్వు మాకు తోడుగా వుండు అంతే చాలు''.

'అంతకన్నా నా బాబయ్యా''

మళ్లీ జీపెక్కాం. ఆగకుండా అడంగు చేరాం. వూళ్లో పెద్దలని, సర్పంచి, పటేల్‌ని, పంచాయితీ మెంబర్ల నందర్ని కలుసుకున్నాం. అందరూ బేరానికి దిగినవాళ్లే. అదేమిటంటే మీ వూళ్లో మీ మాట చెల్లుద్ది ఇక్కడేంటయ్యా అన్నట్టు చూశారు. మోతుబర్లని కలిస్తే ''మాకు రక్షణ కల్పించటానికి పైసలిస్తంగాని మేమేం చెయ్యలేం'' అన్నారు. ఏం చెయ్యాలో తోచలేదు.

ఇంక జాతర సంగతి ఆరాతీస్తే తేలింది— మూడు నాలుగు ముఠాలున్నై అని. ఎవరిది పై చెయ్యైతే వాళ్లది గొప్పఅని. ఆ ప్రయత్నంలో సామ, దాన, భేద, దండోపాయాలన్నిటికీ తా వుంది. తలలు లేస్తై. కొంపలంటుకుంటై. పొలాలు నేలకలుస్తై కుప్పలు బూడిదవుతై. అందులోనూ గాలి వాన కారణంగా కిందటి సంవత్సరం జాతర చెయ్యలేదు. ఈసార్తి ఆ కారణంగా రెట్టింపు సన్నాహం జరుగుతున్నది

అమ్మ వారిఘటం ఏం బజార్నించి నడవాలి. ఎవరు ముందు వారు పొయ్యాలి దగ్గర్నించి ఎవరి పోట ముందు నరకటం వరకూ పోటీయే. ఎవరి జట్టులో వారు కర్రసాము బాగా చేస్తారు? బళ్ల పందెంలో ఎవరెడ్లది గెలుపు? ఎవరి జట్టు కబాడి బాగా ఆడుతుంది? భజనలో ఎవరిబృందం ఎవర్ని ఓడిస్తుంది? నాటకాలు రక్తికడుతుంటే రాళ్లు కొట్టేందుకు ఏర్పాట్లు, కోడి పందాల్లో ఏ కోడికి మందు పెట్టారు? దేని ముక్కుకి, దేని కాళ్లకి విషం పూశారు? వెంకటేశు గెలుస్తాడా? ఓడితే రత్తయ్య బతకనిస్తాడా? వీటి మీదే శ్రద్ధ

# నరమేధం

వీళ్ల మాటలు వింటుంటే వాళ్ల కంపరం పుడుతున్నది. ఇంత స్పర్థ ఎందుకు? ఇన్ని కుట్రలెందుకు? ఎవరి మేక ముందు తెగితే వారిగేదేమిటి? కర్ర తిప్పటం చూసి ఆనందిస్తే చాలదా? భజన వింటే చాలదా? నాటకం చూసి సంతోషించరాదూ? ఎందుకొచ్చిన ఈర్ష్య అసూయాలో అర్థం కావటం లేదు.

మర్నాటికి రద్దీ ఎక్కువయింది పది ఎకరాల జాగా నిండిపోతున్నది. గారడీ వాళ్లు, దొమ్మరాటలవాళ్లు, లాటరీ వాళ్లు, గ్రామ్‌ఫోన్ రికార్డు వాళ్లు, ఇత్తడి, సత్తుగాజు సామాన్ల వాళ్లు, బట్టల వాళ్లు, తిండి పదార్థాలవాళ్లు, నాటకాల వాళ్లు ఆడేవాళ్లు, పాడేవాళ్లు, భజన బృందాలు, వాద్యగాళ్లు, కర్రలు త్రిప్పేవాళ్లు, కత్తిసామువాళ్లు, చెంచులు,గోండులు,లంబాడీలు అందరూ దిగుతున్నారు. పెద్ద చిన్నా గుడారాలు లేస్తున్నై. ఆకుగూళ్లు నిలబెడుతున్నారు. పందిళ్లు, పాకలు, కాఫీ దుకాణాలు, టీ కొట్లు, ఫలహార అంగళ్లు ఒకటన్న మాటేమిటి. కల్లు గుడుంబా సీసాలు దొర్లుతున్నై. చూస్తూ వుండగానే పది ఎకరాల నేల నిండిపోయింది.


ఇంతలో దోపిడి దొంగల ముఠా ఒకటి, నక్సలైట్ల గుంపొకటి వచ్చి చేరిందన్న వార్త వ్యాపించి కొత్త అలజడిని రేపింది. ఇదే అదనుగా తీసుకుని స్థానిక సిబ్బంది వెనకడుగు వేస్తున్నది. ఏ క్షణాన్నైనా వాళ్లు డబ్బుకి లొంగిపోవటానికి సిద్ధంగా వున్నారు. న్యాయానికి కట్టుబడి మాకు అండగా నిలిచిన కొద్ది మందితో ఈ జన సమూహాన్ని అదుపులో వుంచడం అసాధ్య మనిపించింది. మాకింకా కొత్త సిబ్బంది కావాలి, వేరే ఆయుధాలు కావాలి, పవర్లు కావాలి.


ఈ దుష్ప్రచారానికి తోడు ఆ రోజు రాత్రి పూజారి ఇంట్లో సేవలందుకుంటున్న అమ్మవారి ఘటం మాయమయిందన్న వార్త దావానలంగా వ్యాపించింది. గూడెం రణరంగ మయింది. తెల్లగా తళతళలాడే కత్తులు ఎర్ర బారినై. కర్రలు గాలిలోకి తేలి బరువుగా కిందకి వాలినై. నెత్తురు చిమ్మినై. ఏం చెయ్యాలో అంతుపట్టలేదు. పిచ్చెక్కినట్టయింది నాకు. రాణా దీర్ఘాలోచనలో పడ్డాడు. దిక్కు తోచలేదు. గత్యంతరంలేక రాణా, నేను ప్రభాకరం దగ్గరికి వెళ్లాం. మొదట సుముఖంగా మాట్లాడాడు. కాని మా వుత్త చేతులుచూసి మొండి చేతులు చూపించాడు. చేతులు ముడుచుక్కూర్చున్నాడు. ఇంకా అక్కడే కూర్చుంటే తిట్టేట్టున్నాడు. మరి తిట్టడా. ఈసారి దొరికే ముప్పై, నలభై వేలతో కూతురి పెళ్లి చేద్దామనుకున్నాడు.

ఆఖరు ప్రయత్నంగా రాణా హెడ్‌క్వార్టర్స్‌కి వెళ్లాడు, బాస్‌ని మరికొంత సహాయం అడగటానికి.

రాణా అవమానంతో మండిపడుతూ తిరిగి వచ్చాడు. ముఖం జేవురించి వుంది. పలకరించే ధైర్యం నాక్కూడా లేకపోయింది. నన్ను తన వెంట రావద్దని ఒక్కడే ఎక్కడెక్కడో తిరిగి జాతర రోజున రెండు గంటలకి వచ్చాడు. నన్ను దగ్గరికి రానివ్వలేదు. మాట్లాడనివ్వలేదు. నెట్టుకుంటూ వెళ్లిపోయినాడు.

జాతర మొదలయింది. పూజారి భద్రయ్య ఘటాన్ని నెత్తిన పెట్టుకుని బజార్లో నార్లు పోయించుకుంటూ, ధూపాలు వేయించుకుంటూ నడుస్తున్నాడు. చీకటిని నమిలిమింగేటట్టు కాగడాల వెలుగు. సాంబ్రాణి వాసన ముక్కు పుటాలలో దూరుతున్నది. వారు పోసే నీళ్లతో నేలంతా బురద, బురద. ఎక్కడ చూడు పూల జల్లు. పసుపు కుంకాలు తెరలు తెరలుగా గాలిలో లేస్తున్నై, హోలీ పండగని మరిపించినై. గణాచార్ల వీరాంగాలు తారస్థాయికి చేరుకుంటున్నై, వీటికి పైదోడుగా పూనిన భక్తులు ఉగ్రాలు పెరిగి ఊగిపోతున్నారు. వారికి భక్తుల సైత్యోపచారాలు దీపపు



గరగలు నక్షత్రాల్లా మెరుస్తున్నై. వేప కొమ్మల వీవనలు కొల్లలుగా ఆడుతున్నై. ఇంక చుట్టూ డప్పులు, మద్దెళ్ళు, రండోళ్ళు, భేరీలు పగిలిపోతున్నై. బాకాలూదే వాళ్ళు, శంఖాలొత్తే వాళ్ళు తమ ప్రాణాలను పణంగా పూరిస్తున్నారు. తప్పెట్లు పగిలేటట్లున్నై. కొమ్ములు, బూరాలు, కాహళాల జోరు పెరిగిపోతున్నది.

భక్తుల వెర్రి కేకలు, పొర్లు దండాలు, శివమెత్తి ఆడేవాళ్ళు, ఒకళ్ళేమిటి, అందరికి మతిస్థిరం తప్పుతున్నట్లు వూగిపోతున్నారు. కత్తి సాములు, కర్రసాములు సాగుతున్నై, కాగడాలు పట్టుకుని చిందులేస్తున్నారు ఏ లంకా దహనానికో పోతున్నట్టు. నాటకాలు, పాటలు, దొమ్మరాటలు, తోలుబొమ్మలాటలు యధావిధిగా జరుగుతున్నై. ఇవన్నీ చాలనట్లు ఏవో మంత్రాలు చదువుతూ క్రూరంగా చూస్తు, బల్లాలు త్రిశూలాలు తిప్పుతున్న సన్యాసులు క్షుద్రదేవతోపాసకులు మధ్య మధ్య జై మాతా జై జననీ అంటూ అరుస్తున్నారు. అన్నిటిని మించి ఇరవై, ఇరవై ఐదు జతల మేకలు, గొర్రెలు చిన్నచిన్న బళ్ళల్లో అమ్మవారి పటాలని పెట్టుకుని వూరేగుతున్నై. పూలదండలతో, గజ్జల పట్టీలతో వాటిని అలంకరించారు. కల్లుతో ముఖంకడిగి పసుపు కుంకుమలు పూశారు అవి హృదయ విదారకంగా అరుస్తున్నై, తమ ప్రాణాలతోనేకాక గానంతో కూడా దేవతలని తృప్తి పరచాలన్నట్టు ఆ బలి పశువులు.

బాణసంచాలతో పోటీ పడుతున్నారు, వొళ్ళు కాల్చుకుంటూ. ఒక్క జాతర చూస్తే చాలు. పదిజన్మలకు సరిపడ అనుభవం గడించవచ్చు. గుండె దిటవులేని వాళ్ళు పిచ్చాసుపత్రికి వెళ్ళవచ్చు. వీళ్లతోపాటు మేమూ తాగితే బాగుండనిపించింది ఆ క్షణాన. మాయ్రకమ్మినట్టు సాగిపోయే ఈ మానవ సముద్రాన్ని అదుపులో వుంచటం ఎట్లా? ఆ రాత్రి గడిస్తే చాలు అని చేష్టలు దక్కివున్నాం.

వింతగా అంతా సవ్యంగా గడిచిపోయింది.

కాని రాణా మనలోకంలో వున్నట్టుగా లేదు. మగతలో తిరుగుతున్నట్టు తిరుగుతున్నాడు. తిండి తిప్పలూ మానేశాడు.

మరునాటి మధ్యాహ్నానికి అందరూ తిరుగుముఖం పట్టారు. కిందటి సాయంత్రం వరకు తెనెటీగల తుట్టెలాగావున్న మైదానం క్రమంగా ఖాళీఔతున్నది. మేము సాయంత్రానికి వెళ్ళటానికి నిశ్చయించుకున్నాం. రిపోర్ట్‌రాసి రాణాకి చూపించాను. చదవకుండానే సంతకం చేశాడు. అదేమిట్రా అని అనేలోపలే పోనిమ్మన్నట్టు చెయ్యి ఆడించాడు.

అడంగుకి బయల్దేరేముందు భోజనాలకి కూర్చున్నాం. నేను బతిమాలి రాణాను పిల్చుకొచ్చాను. ఇదే నా ఆఖరి భోజనం అంటూ వచ్చి కూర్చున్నాడు. ఆఖరి క్షణాన రాణా నన్ను

## ఇవేమన పద్యాలు




కరగ కరగ బుట్టు కనకంబునకు వన్నె
కదియ కదియ బుట్టు కాంతప్రేమ
ముదియ ముదియ బుట్టు మోహంబు లోభంబు
విశ్వదాభిరామ వినుర వేమ.

రెండు బుజాల మీద చేతులేసి గట్టిగా వాటేసుకున్నాడు. కళ్లల్లో నీటిపొర కనపడ్డది. నేను చకితుడినైనాను. ఏమిటి రాణా అంటూ వుండగానే "చూడు సారధీ, నేనీ జాతర చూసినాక ఈ బలులన్నిటికీ మూలపుటమ్మ కలకత్తా కాళిని చూద్దామనుకుంటున్నాను. ఇటు నించే వెళ్తున్నాను. రిపోర్ట్ నీవే ఇచ్చెయ్యి" అన్నాడు.

"అదేమిటి రాణా. ఇంత సలక్షణంగా జాతర జరిపించిన నీవు బాస్‌కి కనపడితే ఎంతో మెచ్చుకుంటాడు కదా? ఎంత అభివందిస్తాడో!"

రాణా ముఖం నెత్తురు కమ్మింది. కళ్ళు మండిపోతున్నై. వెంటనే నవ్వుకుని "కాదులేరా ఇటే వెళ్తాను. జాతర పూర్తి కావటానికి అమ్మవారికి నరబలి కూడా వుంటే బాగుంటుంది. ఆ సంగతి చూడాలి."

"మరి పిస్టల్ ఇస్తావా ... డ్యూటీలో లేనప్పుడది నీ దగ్గర వుండకూడదు కదా హెడ్డాఫీసులో అప్పగిస్తాను."

"కాదులేరా. నేను తీసుకున్నాగా. నేనే పని

# నరమేధం

ముగిసినాక అప్పగిస్తా రాణాని మర్చిపోకు'' అంటూ వడివడిగా వెళ్లిపోయినాడు.

నా మనసంతా వికలమయింది. హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ బాస్ కిచ్చాను. బాస్ మెచ్చుకొని, రాణా రానందుకు బాధపడ్డాడు. డ్యూటీలో లేనప్పుడు పిస్టల్ తీసికెళ్లినందుకు రాణామీద కొంచెం కోపం కూడా వచ్చింది

వారమయింది. రాణా రాలేదు కాని నాకో రిజిష్టర్డ్ పార్సిల్ అందింది. అందులో రాణా పిస్టల్, అతని డైరీ, నాకో వుత్తరం వున్నై ఉత్తరం విప్పాను.

సారధీ !

ఇది నీకు చేరే వేళ్టికి నేనుండనురా. పిస్టల్‌తో ఇక పనిలేదురా అమ్మవారి జాతరలోని ఆఖరి ఘట్టం నరబలి నాతో పూర్తవుతుంది. ఈ నరమేధం స్వయంగా ఇచ్చుకోవాలనుకున్నా. మానవుడిలో వున్న పైశాచిక ప్రవృత్తికి నన్ను నేను ఆహుతి చేసుకుంటున్నానురా. జాతర సవ్యంగా గడిచిపోవటానికి నా మనస్సాక్షిని చంపుకున్నాను. ఆత్మ వంచనకు మించిన నరకం మరొకటి లేదురా సారధీ. నన్ను నేనే చంపుకున్నట్లే కదా. జీవచ్ఛవాన్నైనాను ఇంక నా బతుకు వ్యర్థం. నా ఆశయాలకు విరుద్ధంగా ప్రవర్తించవలసి వచ్చింది. అందుకే ఈ నరమేధం. దిగులు పడకు. నా జీవితం వ్యర్థం కాకుండా సార్థకం కాబోతున్నందుకు సంతోషించు ......''

నాకు దుఃఖం ఆగడం లేదు. గట్టిగా యేడవటానికి నా మగపుటక అడ్డం వొచ్చింది. అవన్నీ తీసుకుని బాస్ గదిలోకి పరిగెత్తాను. వాటిని ఆయన టేబుల్‌మీద పెట్టి కుర్చీలో కూలబడ్డాను — ముఖం చేతుల్తో కప్పుకుని, ఏడుపుని గొంతులోనే అణచివేస్తూ.

''ఏమయింది సారధీ,ఏమైంది మై సన్'' అంటూ అడుగుతున్న బాస్‌కి అవి చూపించాను.

ఉత్తరం చదివి బాస్ నిర్వీణ్ణుడైనాడు. ఆయన కళ్లలో నీళ్లు చూశాను. అప్పటిదాకా రాణా అంటె బాస్‌కి ఇష్టమని తెలుసు కాని మరీ ఇంత అని తెలియదు. నేనింక నిలదొక్కుకోలేక బల్లమీద వాలి ఏడ్చేశాను. బాస్ తన వ్యధని మనసులోనే నిగ్రహించుకుని నా తల మీద చెయ్యేసి సేద తీర్చాడు. వేడి కాఫీ తెప్పించి తను తాగుతూ నాచేత తాగించాడు.

బాస్ వుత్తరం తీసుకుని చదవటం ప్రారంభించాడు

''విపరీతమైన ఆందోళనతో నిస్సహాయతతో హెడ్‌క్వార్టర్స్‌కి వచ్చాను. కాని దురదృష్టం నన్ను వదల్లేదు. బాస్ కూతురికి యాక్సిడెంటై బాస్ ఇంటికి వెళ్ళాడు. మహేంద్ర ఆ కుర్చీలో వున్నాడు, ప్రాణాలన్నీ చంపుకుని అక్కడి పరిస్థితి ఎంత భయానకంగా వుందో చెప్పి ఇంకా సిబ్బందిని, మరికొన్ని పిస్టల్స్‌ని, టియర్‌గాస్ గుళ్లని ఇవ్వమని అడిగాను. మహేంద్ర తనకు నామీద వున్న కసినంతా వెళ్లకక్కాడు. నన్ను పిస్టల్ వుపయోగించలేని పిరికిపందనన్నాడు, అసమర్థుడ..''బాస్ ఇంక చదవలేక చేతుల్లో తల పెట్టుకుని '' ఓరి ద్రోహి '' అంటూ కళ్లు మూసుకున్నాడు.

నేను మెల్లగా ''చదవండిసార్ అన్నాను.''

''అసమర్థుడవన్నాడు. పిస్టల్ తన కాళ్ల దగ్గర పడేసి గాజులు తొడుక్కోమన్నాడు నా కడ్డు వస్తావా, ఇంతతో నీ పని సరి. ఓడిపోయిన చవట వెధవ్వన్నాడు ఇంక భరించ లేకపోయినానురా. ఇంక ప్రభాకర్ సంగతి తెలిసిందేకదా వెంటనే వచ్చి మీకు ముఖం చూపలేక, సిగ్గుతో కుంచించుకుపోతూ ఆసాముల దగ్గర వసూలు చేశాను. ఎవరి మామూళ్ళు వాళ్లకిచ్చేశానురా, ప్రభాకరంతో సహా. తరవాత తెలిసింది వాళ్ళే ఒక ముఠాని బందిపోట్లు కింద, ఇంకో ముఠాని నక్సలైట్లుగా తెచ్చి ప్రచారం చేశారని ! ఘటాన్ని దాచి అల్లరి చేయించింది కూడా వాళ్ళేరా. డబ్బుతో అందరి నోళ్లూ కట్టేశాను. మూసేశాను.

జాతర శాంతంగా గడిచిపోయింది కదూ ? గ్రాండ్ సక్సెస్ అని బాస్ కూడా కంగ్రాట్యులేట్ చేసి వుంటాడు. ఔనా ? కాని పిస్టల్ మీద చెయ్యి వేసినప్పుడల్లా చెయ్యి బొబ్బలెక్కినట్టు అయ్యేది మహేంద్ర మాటలు నన్ను కాల్చేస్తున్నై నా పంచ ప్రాణాలు, నా ఆత్మ గౌరవం, ఒక్కమాటలో చెప్పాలంటే నన్ను నేను చంపుకుని డబ్బు వసూలు చేశానురా సారథీ.

ఆ పిస్టల్‌కి అగౌరవం జరగకూడదు. దానికి శాంతి నా ప్రాణమేరా. కలకత్తా వెళ్లాను. కాళీదేవిని చూశాను. తాగిన నెత్తురు చాలనట్టు నాలిక జాపింది ఊఁ నాదీ తాగమన్నాను. అంతే

హౌరాబ్రిడ్జి మీద నుంచుని పిస్టల్‌తో కాల్చుకుంటాను. పిస్టల్, డైరీ, వుత్తరం నీకు పంపమని రాసిపెట్టాను ఒక పోలీస్ ఇటు వస్తుండగా ఆ పని చేస్తాను.

నువ్వు వేరెదైనా వుద్యోగంలో చేరు, జంగయ్య మాటలు అక్షరాలా నిజంరా సారధీ. ఈ నా నరమేధంతో కనీసం నీ బోటి కొందరైనా బాగుపడాలని నా కోరిక నా ఆవేదనరా. ఇంక వుంటారా సారధీ.

నీ రాణా

నా కళ్లు నీళ్లు కారిపోతున్నై. బాస్ చదవడం ఎప్పుడాపాడో గమనించలేదు. బుజం మీద చెయ్యేసి ''సారధీ! ప్లీజ్ కంపోజ్ యువర్ సెల్ఫ్, శలవు పెట్టి కొన్నాళ్లు తిరిగి రా'' అంటూ బాస్ గబగబా బైటికి నడిచాడు.

కాని ఎన్ని శలవలైతే మాత్రం నేనీ ''నరమేధం'' మరుస్తాను. ★


## వర్తక సోదరులకు

మీకు సేల్సుటాక్సు, ఇన్‌కంటాక్సు గురించి తెలిసినా మీరింకా వాటిని గురించి తెలుసుకోవలసిన అనేక వేల విషయాలు, జాగ్రత్తలు, పొందేరాయితీలు ఎన్నోఉన్నాయి. మీకుపయోగించే, సేల్సుటాక్సు పుస్తకం, ఇన్‌కంటాక్సు పుస్తకం, నేటివరకు వచ్చిన అన్నిమార్పులతో అడ్వకేటు మూర్తి అందరికి సులభంగా అర్థం అయేలా తెలుగులో రచించారు ఒక్కో పుస్తకం ధర రూ 25/- పోష్టేజీ రూ 7/- అదనం ఈ రెండూ ఒకేసారి కొంటే పోష్టేజీతో సహా రూ50/-లకే వి పి పోష్టుద్వారా పంపబడును ఇవి మీరు చదవటం వల్ల మీ టాక్సు సమస్యలు మీరే పరిష్కరించుకోగల సామర్థ్యం రావటమేగాక, ఇతరులకూ సరియైన సలహాలు యివ్వగలుగుతారు దేశసేవ ప్రచురణలు, నెం 2 ఇందిరానగరు, వెంగళరావు నగరు టాంకు సమీపాన, హైదరాబాదు-500 890 కు ఉత్తరం వ్రాసి వాటిని పొందండి.



'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు

తమపేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

—సంపాదకుడు.